సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

క్రీడలతో పాటు మార్షల్ ఆర్ట్స్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసిట్లు జే బీఎల్ తైక్వాండో అకాడమీ చైర్మన్ బాబు లాల్, కోచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. **– కవాడిగూడ, ఫిబ్రవరి 26**

ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు..

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై పలువురు సీనియర్ పాత్రికేయులు, సమాచార శాఖ అధికారులు, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డికి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్‌అలీ, పాత్రికేయులు పాల్గొన్నారు.

– రవీంద్రభారతి, ఫిబ్రవరి 26

చిత్తారమ్మకు పూజలు

శామీర్‌పేట్‌లోని చిత్తారమ్మ ఆలయంలో ఎస్ఎస్‌కే సమాజ్ ప్రతినిధులు పూజలు చేశారు. గుడ్డిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు హెచ్ కుమార్, శివరతన్, నర్సింగ్, జ్యోతినాగేంద్ర, నర్సింగ్‌రావు, దీపక్, యశ్వంత్ చవాన్, బాలకిషన్, ప్రభు, కల్పన, రాణిదీప పాల్గొన్నారు. **– అబిడ్స్, ఫిబ్రవరి 26**

ఇందిరాపార్కు అభివృద్ధికి కృషి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- వాకర్స్ సమస్యలపై ఆరా

ఇందిరాపార్కులో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సమస్యలను వివరిస్తున్న వాకర్స్, సందర్శకులు

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి 26: ఇందిరాపార్కును రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్కులో పార్కు డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, పార్కు మేనేజర్ భాస్కర్, సూపర్‌వైజర్ మౌనికతో పాటు బీజేపీ నాయకులు జి.వెంకటేశ్‌లతో కలిసి ఆయన సందర్శించి పార్కులోని సందర్శకులు, వాకర్స్‌ను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాపార్కులో కనీస సౌకర్యాల కల్పనకు పార్కులో ఉన్న వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో వాకర్స్, స్థానికులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందిరాపార్కులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వాకర్స్, సందర్శకులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కులో కుక్కల బెడద, నీటి సమస్యలు, సానిటేషన్, టాయిలెట్‌ల శుభ్రతపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరాపార్కు వాకర్స్ డాక్టర్ ఎ. సుధాకర్ యాదవ్, ప్రభాకర్‌యాదవ్, శ్రీనివాస్‌ముదిరాజ్, టీకేఎం రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ..

చిక్కడపల్లి : అడపిల్లలు తల్లిదండ్రులకు భారం కావద్దని మాజీ సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి పథకం తీసుకొచ్చి అమలు చేశారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని హిమాయత్‌నగర్ తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం గాంధీనగర్, రాంనగర్, కవాడిగూడ డివిజన్లకు చెందిన 51 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ యువజన నాయకుడు ముఠా జయసింహ, డిప్యూటీ తాసీల్దార్ రఘువిష్ణు, కవాగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రాకేశ్‌కుమార్, శంకర్ ముదిరాజ్, ఆర్. మోజస్, టెంపుల్ జనార్దన్, ప్రవీణ్, కల్యాణ్‌నాయక్, దేవేందర్ నాయక్, ఎస్టీ ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజీవనంలోనే ఎంతో సంతృప్తి

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, వక్తలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 : ప్రజా జీవనంలోనే ఎంతో సంతృప్తి ఉందని, వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. అతిథి మాస పత్రిక 10వ వార్షికోత్సవాలు రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా స్పీకర్, విశిష్ట అతిథిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, అతిథి పత్రిక సంపాదకుడు డి. వెంకటేశ్వరరావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఎక్సలెన్సీ అవార్డును బహూకరించి సన్మానించారు. అనంతరం స్పీకర్ పలువురు కళాశాల అధ్యాపకులకు, మేధావులకు, జర్నలిస్టులకు అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైర్మన్ అజామ్, జేఎన్‌టీయూ మాజీ వైస్ ఛాన్సలర్ డీఎన్ రెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, డా. కె. రామదాసు, హరిహర ఫౌండేషన్ చైర్మన్ మారగాని శ్రీనివాస్‌రావు, తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

29న అమ్మవారి ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠ

అంబర్‌పేట, ఫిబ్రవరి 26 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో మహాంకాళి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 29న ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ ఉంటుందని సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా 27న విఘ్నేశ్వరపూజ, అఖండ దీపారాధన, అంకురారోపణము, యాగశాల ప్రవేశం, మండపారాధన, సాయంత్రం 5 గంటలకు అగ్నిప్రతిష్ఠ, జలాదివాసము, దేవతాహోమాలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం ఉంటాయన్నారు. 28 బుధవారం 8 గంటలకు మంటప పూజలు, మూలమంత్ర హోమాలు, జపాలు, ధాన్యాదివాసం, మంత్ర పుష్పం, 5 గంటలకు దేవతాహోమాలు, ప్రదోషకాల పూజలు, ధ్వజస్తంభానికి పుష్పాదివాసము, ఫలాదివాసము, శయ్యాదివాసము ఉంటాయని తెలిపారు. 29న ఉదయం 6 గంటలకు మంటప పూజలు 10 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, బలినివేదన, పూర్ణాహుతి, కుంభాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బాస్కెట్‌బాల్ విజేతలకు బహుమతులు అందజేత

నాంపల్లి నియోజకవర్గంలోని మాసాబ్‌ట్యాంక్ స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ బాస్కెట్ బాల్ పోటీల టోర్నమెంట్‌లో గెలుపొందిన స్వామి నారాయణ గురుకుల పాఠశాల విద్యార్థులకు మాసాబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌రావు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సాయిబాబా, మాజీ రంజీ క్రికెటర్ బి.మోహన్, బాస్కెట్ బాల్ అంతర్జాతీయ ఆటగాడు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 26

నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 26 : అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నేడు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం అంబర్‌పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంగళవారం 10 గంటల నుంచి నిర్వహిస్తున్న నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు.

పార్టీ శ్రేణులతో కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడటంతోపాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

టోలిచౌకి ఎండీలైన్స్‌లో షబ్ ఎ బరాత్

కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి డివిజన్ ఎండీలైన్స్‌లో సోమవారం జరిగిన షబ్ ఎ బరాత్ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. ఆయనతోపాటు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, మహ్మద్ హరూన్ ఫర్హాన్, తదితరులున్నారు.

–మెహిదీపట్నం ఫిబ్రవరి 26

ముగిసిన అఖిల భారత విద్యార్థుల సదస్సు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 : అఖిల భారత విశ్వవిద్యాలయాల విద్యార్థుల ఆధ్వర్యంలో 'భారత్ బచావో' పేరట సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రెండు రోజుల అఖిల భారత విద్యార్థుల సదస్సు సోమవారం ముగిసింది. ప్రొఫెసర్లు నిరంజన్, రాంపునియాని, హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షపాతి విప్లవ శ్రేయోభిలాషి రామకృష్ణారెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 : ప్రజాపక్ష పాతి,విప్లవ శ్రేయోభిలాషి నవ్య ప్రింటర్స్ రామకృష్ణా రెడ్డి సంతాప సభ సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. రామకృష్ణరెడ్డి ప్రెస్ నిర్వహించుకుంటూ తన జీవిత సహచరి, పీఓడబ్ల్యూ నేత సంధ్య ప్రజల తరపున పోరాటానికి సహకారం తోడ్పాటును అందించాడని కొనియాడారు. ఈ సందర్భంగా 'మేము ప్రేమించే చందమామ 'మా ఆర్‌కేఆర్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ నాయకుడు కె.నారాయణ, సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే గోవర్ధన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు ఝాన్సీ, హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకుడు జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

సదస్సులో పాల్గొన్న సినీ నిర్మాత శరత్‌కుమార్

ముషీరాబాద్, ఫిబ్రవరి 26: విద్యానగర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మీడియాలో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత జి.శరత్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ రానున్న కొన్ని సంపత్సరాలలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవబోతున్నదని, ఓటీటీ సినిమా అతిపెద్ద వేదికగా మారబోతున్నదన్నారు. విస్తరిస్తున్న మీడియా రంగంలో యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు రానున్నాయని, ఇందు కోసం పోటీకి అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు పి.వెంకట్ ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.సుకన్య, అధ్యాపకులు అనితా అబ్రహం, బంగ్లా భారతి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు అందజేత

మెహిదీపట్నం ఫిబ్రవరి 26 : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్ ఎంపీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్పక్ అహ్మద్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, షేక్‌పేట్ కార్పొరేటర్ రాషీద్ ఫర్హాజుద్దీన్‌తో కలిసి 640 మందికి రూ.55.60 లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.

నాంపల్లి ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కృషి..

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా రోగులను కలిసి మాట్లాడిన ఆయన అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

రిథమ్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ

రిథమ్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ ఓరియెంటేషన్ షోలో కావ్యబాగ్ చాందని

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 : బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో సోమవారం డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రిథమ్ ఆఫ్ మ్యూజిక్ థెరపీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సౌండ్ హీలర్ కావ్యబాగ్ చాందని హాజరయ్యారు. మైండ్ వెల్నెస్ కోచ్ స్ట్రెస్‌ని ఎలా అధిగమించాలో వివరించారు. ఇన్స్ట్రుమెంట్ ఉపయోగించి ఒత్తిడి నివారణకు రిథమ్ ఆఫ్ మ్యూజిక్ థెరపీతో విద్యార్థులకు ఓరియెంటేషన్ షో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. భావని, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సంతోష్‌గుప్తా

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 26 : ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సరాబు సంతోష్‌గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. సోమవారం లాల్‌దర్వాజ, గౌలిపురా ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం కన్యకా పరమేశ్వరి ట్రస్టు భవనంలో నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి మ్యాడం దయాకర్‌గుప్త, దేవత శ్రీనివాస్ ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు. సంఘం సభ్యులు సంతోష్‌గుప్తాను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లక్ష్మణ్‌గుప్తా, రాములుగుప్తా, విశ్వేశ్వరయ్యగుప్తా, ఆశోక్‌గుప్తా, శ్రీరాంకోట యగ్గుప్త, మల్లికార్జున్‌గుప్తా, నర్సింహులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్వాన్‌లో విజయసంకల్ప యాత్ర

అబిడ్స్, ఫిబ్రవరి 26 : విజయ సంకల్ప యాత్రను కార్వాన్ నియోజకవర్గంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్ సింగ్ అన్నారు. మంగళవారం ఉదయం పది గంటలకు గుడిమల్కాపూర్ నుంచి ప్రారంభమై కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం, జియాగూడ 2జే బస్టాప్ మీదుగా పురానాపూల్ నుంచి బయల్దేరుతుందన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బీజేపీ నాయకులు పాల్గొంటారని వివరించారు. నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

వెంకటేశ్వర్లకు సర్ సీవీరామన్ స్మారక అవార్డు

అబిడ్స్, ఫిబ్రవరి 26 : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లుయాదవ్‌ను సీవీ రామన్ స్మారక అవార్డు 2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న జాతీయ సైన్స్ డే సందర్భంగా జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్‌లో జరిగే సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 26: అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60)కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడు గోధుమ రంగు చొక్క, నషం రంగు ప్యాంట్ ధరించి 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712660543 నంబర్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

నర్సుల సేవలకు విలువ కట్టలేం..

- విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జి. చంద్రయ్య

నీలోఫర్ దవఖాన నర్సులకు అవార్డులను ప్రదానం చేస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 26: రోగులకు దవాఖానలలో నర్సులు చేస్తున్న సేవలకు విలువకట్టలేమని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి. చంద్రయ్య అన్నారు. ఆల్ ద బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ 19వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో నీలోఫర్ దవఖానలో విధి నిర్వహణలో విశేష సేవలందిస్తున్న పలువురు నర్సులకు సేవా నంది జాతీయ అవార్డులు,విశిష్ట ప్రతిభా రత్న అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ చంద్రయ్య ప్రసంగిస్తూ కోవిడ్ సమయంలో వైద్యులు, నర్సులు సాహసోపేతంగా బాధ్యతలను నిర్వర్తించి సమాజంలో గొప్ప సేవాతత్పరులుగా నిలిచిపోయారని అన్నారు. వారి సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఏసీ ఛైర్మన్ మందాడి క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నారాయణ, దైవజ్ఞశర్మ, పి. క్రిష్ణదేశిషు, కూచిపూడి నృత్య గురువు డాక్టర్ ఎస్పీ భారతి, కొరియోగ్రాఫర్ ఇ.సూర్యతేజ సుబ్రాంత్, నిర్వాహకులు డాక్టర్ ఇఎస్ సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి వీర్‌సావర్కర్

వీర్‌సావర్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి

కాచిగూడ, ఫిబ్రవరి 26: దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి వీర్‌సావర్కర్ అని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. వీర్‌సావర్కర్ 58వ వర్ధంతిని సోమవారం కాచిగూడ ఎక్స్‌రోడ్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వీర్‌సావర్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వీర్‌సావర్కర్ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారని కొనియాడారు. విలువతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో ఆయనకు ఎవరూ సాటిరారని, వీర్ సావర్కర్ జీవితం నేటి యవతకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ ఉమ, రమేశ్‌యాదవ్, వినోద్ యాదవ్, సుభాష్‌పటేల్, కృష్ణకుమార్, రమేశ్‌మంజునాథ్, క్షీర్‌సాగర్, అశోక్‌కులకర్ణి, సూర్యప్రకాశ్‌సింగ్, నర్సింగ్‌యాదవ్, భీం రాజ్, బాలప్రసాద్, ఆర్. సంతోష్, రవియాదవ్, దీపక్, సూరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వాదాన్ని అభివృద్ధి చేసిన ఘనత వీర్ సావర్కర్‌దే..

సుల్తాన్‌బజార్: రాజకీయ, జాతీయ హిందూ జాతీయ వాదాన్ని అభివృద్ధి చేయడంతో పాటు హిందూ మహాసభ ఏర్పాటులో వినాయక్ దామోదర్ సావర్కర్ కీలక పాత్ర పోషించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా రాంకోఠి చౌరస్తా, వీర్ సావర్కర్ చౌక్ మార్గంలోని సావర్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావర్కర్ జీవితం యువతకు ఆదర్శమన్నారు.

మెగా హెల్త్‌క్యాంప్‌నకు విశేష స్పందన

సుందరయ్యపార్కులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసాచారి

జుమ్మెరాత్‌బజార్ లాలాభవన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకుడు పి. మాణిక్‌రావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పార్కులో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వాకర్స్ ఇంటర్నేషనల్- 307 సిటీ గవర్నర్ శ్రీనివాసాచారి, బీఆర్ఎస్ సీనియర్ ఎం.ఎస్. శ్రీనివాస్‌రావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

కామినేని హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలను నిర్వహించి తగిన సూచనలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు ఆర్.వివేక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌స్వామిగౌడ్, కోశాధికారి కిరణ్‌కుమార్, రాజు, క్లబ్ సభ్యులు నాగభూషణం, సంపత్‌రెడ్డి, మురళీకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేందుకు ముందుకు రావాలి

అబిడ్స్ : ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వైద్య భూషణ్ అవార్డు గ్రహీత పి.మాణిక్‌రావు అన్నారు. నిర్మల్ ఆర్గనైజేషన్, సిలికాన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేశ్ వైద్య బృందం జుమ్మెరాత్‌బజార్‌లోని లాలా భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.

విద్యారంగానికి విద్యార్థులే కీలకం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మాళవిక ఆనంద్, ప్రిన్సిపాల్ సవిత

కాచిగూడ,ఫిబ్రవరి 26: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాత వారి ఉన్నత శిఖరాలకు దోహదపడుతుందని గాన కోకిల మాళవిక ఆనంద్ అన్నారు. స్ట్రాబెరీస్ ఫీల్డ్ స్కూల్ వార్షికోత్సవాలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్